# ప్రజాపాలన

శుక్రవారం,
అక్టోబర్ 05-2018
పేజీలు:8

# అమరావతి ప్లస్

కృష్ణా, గుంటూరు , ప్రకాశం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,విశాఖ,విజయనగరం,శ్రీకాకుళం,నెల్లూరు,కర్నూలు,కడప,చిత్తూరు,అనంతపురం




## ప్రాంతీయ విభేదాలను
# రెచ్చగొడుతున్న బీజేపీ

### డొక్కా మాణిక్య వరప్రసాద్



అమరావతి:ఏపీలో ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టడమే ధ్యేయంగా బీజేపీ నాయకులు మిడతల దండులా, 'బాహుబలి'లో కిలికిరి సైన్యంలా ప్రయత్నిస్తున్నారని ఏపీ శాసనమండలి విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ మండిపడ్డారు. 4 ఏళ్లలో రాయలసీమలో జరుగుతున్న పారిశ్రామికాభివ ృద్ధిపై చర్చకు సిద్ధమా? అని బీజేపీ నేతలకు సవాల్ విసిరారు. రాష్ట్రంలోని 13 జిల్లాల సమగ్రాభివ ృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న క ృషి కళ్లకు కనిపించడంలేదా? అంటూ ఆ పార్టీ నేతలను నిలదీశారు. ఏపీ సచివాలయంలోని నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో ఈరోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ, బీజేపీ రాజకీయ సిద్ధాంతం ప్రాంతీయ విబేధాలపైనే ఆధారపడి ఉందని, దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టి పబ్బం గడుపు కుంటున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ లో అధికారంలోకి రాకముందు ఆ రాష్ట్రాన్ని నాలుగు రాష్ట్రాలుగా విభజిస్తామని చెప్పి, ఇపుడు అధికారంలోకి వచ్చిన తరవాత విభజన ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. రాష్ట్ర పునర్విభజన కారణంగా ఏపీ తీవ్ర ఇబ్బందుల్లో కూరుకుపోయిందని, సీఎం చంద్రబాబునాయుడు తన నాయకత్వ పటిమతో ఏపీని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పరుస్తున్నారని అన్నారు. ఇది చూసి ఓర్వలేని బీజేపీ నాయకులు మిడతల దండులా, బాహుబలి సినిమాలోని కిలికిరి సైన్యంలా ఏపీలో ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.రాయలసీమ డిక్లరేషన్ అంటూ ప్రాంతీయ విభేదాలు రెచ్చగొడుతున్న బీజేపీ నాయకులు వెనుకబడిన ప్రాంతాలకు ఎందుకు ప్యాకేజీ ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. రాయలసీమ అభివ ృద్ధికి తమ ప్రభుత్వం క ృషి చేస్తోందని, తిరుపతిని మొబైల్ మాన్యుఫాక్చరింగ్ హబ్ గా మార్చామని, దేశంలో తయారయ్యే 5 ఫోన్లలో ఒకటి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిందేనని చెప్పారు.

నేడు తిరుపతిలో డిక్సన్ రెండో యూనిట్ ను సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారని, దేశంలో ఎలక్ట్రానిక్ హబ్ గా హర్యానాలోని గుర్ గామ్ మొదటిస్థానంలో ఉంటే, తిరుపతి రెండో స్థానంలో ఉందని అన్నారు. ఫాక్స్ కాన్, సెల్ కాన్, షియోమి, డిక్సన్ వంటి పెద్దపెద్ద మొబైల్ కంపెనీలు తిరుపతిలో ఉత్పత్తి ప్రారంభించాయని, వాటి ద్వారా వేలాది యువతకు ఉద్యోగావకాశాలు లభించాయని చెప్పారు.

అనంతపురంలో కియా కార్ల పరిశ్రమను ఏర్పాటు చేశామని, దీనివల్ల ఎందరికో ఉపాధి అవకాశాలు లభించాయని, నంద్యాలలో మెగా సీడ్ పార్క్ ఏర్పాటు చేశామని, దీనివల్ల దేశానికే విత్తనాలు సరఫరా చేసే స్థాయికి చేరుకున్నామని డొక్కా సంతోషం వ్యక్తం చేశారు. పెప్సీ, బర్గర్ పెయింట్స్ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చామని, నాలుగేళ్లలో చిత్తూరు జిల్లాలోనే 4 లక్షల మందికి ఉపాధి కల్పించిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్క్ ను కర్నూల్ లో స్థాపించామని,ఇవేవీ బీజేపీ నాయకులకు కనిపించడంలేదా? అని ప్రశ్నించారు.

# రాహుల్‌ను ప్రధాని చేయటం లక్ష్యం

### - అలెగ్జాండర్ సుధాకర్
### ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమం



నరసరావుపేట, ప్రజాపాలన : రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేసేంతవరకు పోరాడతామని నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ అన్నారు. ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఉప్పలపాడులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం, కేంద్రంలో బీజేపీ అవినీతిలో కూరుకుపోయాయని, ఎక్కడ చేసిన కోట్ల రూపాయల స్కామ్‌లేనన్నారు. పేదవాడు జీవించాలంటే కాంగ్రెస్‌పార్టీ తిరిగి అధికారంలోకి రావాలన్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన కుటుంబం ఇందిర కుటుంబమన్నారు. ఆ కుటుంబ పరిపాలన దేశానికి రక్షణని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. అందరూ కలిసికట్టుగా పోరాడి రాహుల్‌ను ప్రధానిని చేయాలన్నారు. రాష్ట్రంలో పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి చేస్తున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలందరూ అండగా ఉంటున్నారన్నారు. అనంతరం గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో ఇంటింటికీ కాంగ్రెస్ కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రజలు ఎందుకు ఓటు వేయాలో వివరించారు. గ్రామంలో ప్రజలు అలెగ్జాండర్ సుధాకర్‌కు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎస్‌ఎం.బాషా, మహబూబ్‌జాని, జకీర్, ఎస్సీ సెల్ నాయకులు భాస్కర్, బాబు, రాజు, నాగేంద్ర, శ్యామ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచంపల్లి గ్రామ దర్శిని సాక్షిగా
# బాలకార్మికునితో పంచాయతీ పనులు..

పోచంపల్లి-04అక్టోబర్18(ప్రజాపాలన):జగ్గయ్యపేట మండలంలో పోచంపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన గ్రామదర్శిని కార్యక్రమం చేపట్టారు.గ్రామదర్శి కార్యక్రమం సందర్భంగా పోచంపల్లి గ్రామంలో పలు వీదులలో పంచాయతీ అధికారులు పరిశుభ్రం చేసి రోడ్డు మార్జిన్ లో సున్నం వేయటానికి పంచాయతీ కేటాయించిన స్వచ్ఛా భారత్ చిన్న రిక్షాలో సున్నపు బస్తాలను వేయగా దానిని సుమారు 7సంవత్సరాలు వయస్సు గల బడీడు బాలునితో పంచాయతి అదికారులే బాలకార్మికునితో పని చేయించుకోవ్వటం పలు ఆరోపణలకు తావిస్తున్నాయి.అదికారులైన పంచాయతీ కార్యదర్శి మాత్రం మేము పెట్టలేదని,యం.ఈ.ఓ మాత్రం పరిశీలిస్తామని తెలియచేసారు.కాని సాక్షాత్తు రాష్ట్ర ప్రత్యేక ప్రదాన కార్యదర్శి సిసియల్ఏ మన్ మ్మెహన్ సింగ్ మరియు స్దానిక మండల స్దాయి అదికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు వస్తున్న సంగతి అందరికి తెలిసినప్పటికి ఇట్టువంటి సంగతి జరగటం దుర దృష్టకరం.అదికారులు మరల ఇటువంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా చూడాలని గ్రామ ప్రజలు భావిస్తున్నారు.దీని పై ఉన్నతాదికారులు స్పందించి విచారణ జరిపించి బాలకార్మికులకు నిర్బంధ విద్యనందించాలని కోరుతున్నారు.



# దవాఖానాలో కాన్పు చేసిన కాంపౌండర్:శిశువు మృతి



సత్తెనపల్లి,ప్రజాపాలన :ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పు చేయించుకోవాలంటూ విస్త ృతంగా ప్రచారం చేస్తున్న ప్రభుత్వం.. అందుకు అవసరమైన డాక్టర్లను నియమించడం లేదు. దీంతో కాంపౌండర్లే డాక్టర్ అవతారమెత్తి.. ప్రసవం చేయగా శిశువు మ ృతి చెందిన ఘటన గుంటూరు జిల్లా సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోజరిగింది. వివరాల్లోకి వెళ్తే........పెదకూరపాడుకు చెందిన ఒక గర్భిణీ మహిళ షేక్ రఫియ గత రాత్రి పదిన్నర గంటల సమయంలో తీవ్ర పురిటి నొప్పులతో ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళింది.అక్కడ సిబ్బంది బిడ్డ అడ్డం తిరిగింది.వెంటనే సత్తెనపల్లి ఏరియా వైద్యశాలను సంప్రదించాలని పేర్కొన్నారు.నొప్పులతో విలవిలలాడుతున్న మహిళను కుటుంబీకులు సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్ళారు.ఆ సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో వైద్యశాలలోని కాంపౌండర్లు కాన్పు చేశారు.ఈ సందర్భంలో బిడ్డ మ ృతి చెందిది. బిడ్డ మ ృతి చెందడం, తల్లి ఆరోగ్య పరిస్థితి క్షీణించటానికి డాక్టర్ లేకుండా కాంపౌండర్లు కాన్పు చేయటమే కారణమని రఫియా కుటుంబీకులు, బంధువులు..ఆరోపిస్తున్నారు.

# పండుగ సీజన్‌ను పానసోనిక్ సబ్ సే బడా క్యో హార్ విక్రయాలు

విజయవాడ,అక్టోబర్2: రాబోయే పండుగ సీజన్ కు 100వ ఏడాది వేడుకలను విస్తరిస్తూ ఆవిష్కరణ,సాంకేతిక తలో ముందంజలో ఉన్న పానసోనిక్ భారతదేశం లో సబ్ సే బడా క్యో హార్ విక్రయాలు ప్రారంభించిందని సంస్థ సీఈఓ మనీష్ శర్మ తెలిపారు. టీవీ,ఫ్రిజ్,వాషింగ్ మెషిన్,ఏసీ,మైక్రోఓవెన్,లూమిక్స్ కెమెరాలు,సౌందర్య ఉత్పత్తులు, చిన్న ఉపకరణాలపై ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తున్నట్లు తెలిపారు. 100వ ఏడాది సంబరాల్లో భాగంగా వినియోగదారుల కు రాబోయే పండుగ సీజన్ ను ఉత్సాహంగా గడిపేందుకు ఈ ఆఫర్లు 100 రోజుల పాటు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది కన్నా 25 శాతం ఎక్కువ వ్యాపార నిర్వహణ తమ లక్ష్యమన్నారు.

# వైఎస్ఆర్‌సిపి జిల్లా జాయింట్ సెక్రటరీగా మైలా రామకృష్ణ నియామకం



జగ్గయ్యపేట–04అక్టో బర్18(ప్రజా పాలన):వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృష్ణాజిల్లా జాయింట్ సెక్రటరీగా జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామానికి చెందిన మైలా రామక ృష్ణ నియమితులైనారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను నియామకపత్రాన్ని ఆయనకు అందజే శారు.ఈ సందర్భంగా రామక ృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాకు జిల్లా స్థాయిలో పదవీ ఇచ్చిన సామినేని ఉదయభాను గారికి క ృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని తెలియజేశారు.

## కొనకనమిట్ల యూనియన్ బ్యాంక్ కార్యకలాపాలలో నిర్లక్ష్యం: బ్యాంక్ ఎదుట ఖాతాదారుల నిరీక్షణ

ప్రజాపాలన –కొనకనమిట్ల మండల కేంద్రమైన కొనకనమిట్ల యూనియన్ బ్యాంకు 10 గంటలకు కార్యకలాపాలు ప్రారంభించాల్సి ఉండగా ప్రతిరోజు ఖాతాదారులు 9:30 నుండి బ్యాంకు దగ్గర వేచిఉండి త్వరత్వరగా బ్యాంకులో పని ముగించుకుని వారి వారి పనులకు వెళ్తారు . కాగా గురువారం రోజు కూడా రోజులాగే 9:30 నుండి ఖాతాదారులు బ్యాంకుకు చేరుకున్నారు. రోజు 10గంటలకు విధులకు వచ్చే బ్యాంకు సిబ్బంది 11:45 వరకు విధులకు హాజరు కాలేదు కదా కనీసం బ్యాంకుకు తాళాలు వేసి ఉండడంతో ఖాతాదారులు భారీగా పెరిగారు. 11:45వరకు బ్యాంకు సిబ్బంది బ్యాంకు తెరవకపోవడంతో రోజువారీ కూలీలు, వివిధ విధులకు హాజరయ్యేవారు, ఉద్యోగులు, రైతులు, బ్యాంకు ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల ఈరోజు సమయం వ ృధా అయ్యిందని వాపోయారు.బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యంపై పై అధికారులు స్పందించి సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.

# అందరు కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌ని సాధిద్దాం: ఎంపీపీ వెంకట సులోచన



పిట్టలవానిపాలెం (ప్రజాపాలన): ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ వెంకట సులోచన అన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే అభివ ృద్ధి సాధ్యం అవుతుందన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ద్వార అనేక అంశాలలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఏఎన్ఎం లు,అంగన్ వాడి కార్యకర్తలు ద్వారాప్రజలకి మురికి కుంటాలు ఉండటం వల్ల కలిగే నష్టాలను తెలియపరచడం జరుగుతుందఅన్నారు. తడి చేత్త,పొడి చేత్త వేరుగా వేయడంతో కాలుష్యాన్ని చాలా వరకు నివారించవచ్చన్నారు. ప్రతి గ్రామంలో ఇంటి ముందుకు స్వచ్ఛ వాహనం వచ్చినపుడు అందులోనే చెత్తను వేయలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు యువత జిల్లా కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో భారీగా గ్రామదర్శినికి తరలివెళ్లిన కార్యకర్తలు



జి.కొండూరు:(ప్రజాపాలన):మండల కేంద్రమైన జి.కొండూరు నుండి గురువారం తెలుగుదేశం పార్టీ తెలుగుయువత జిల్లా కార్యదర్శి అంకెం సురేష్ యువత జిల్లా ఉపాధ్యక్షులు పజ్జురు వినయ్ తదితరుల ఆధ్వర్యంలో మైలవరంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామదర్శిని,గ్రామ వికాసం కార్యక్రమానికి జి.కొండూరు మండలం నుండి అత్యధిక మంది యువత, టిడిపి కార్యకర్తలతో బైక్ ర్యాలీతో,పలు వాహనాలతో మైలవరం తరలివెళ్లారు.ఈ సందర్భంగా 100మంది టిడిపి కార్యకర్తలు జెండాలు బైకులు కట్టి పలు నినాదాలు చేసుకుంటూ గ్రామ పురవీధుల్లో బైకు ర్యాలీ నిర్వహిస్తు మైలవరం తరలి వెళ్లారు.ఈ సందర్భంగా టిడిపి యువత జిల్లా కార్యదర్శి అంకెం సురేష్ మాట్లాడుతూ రాష్ట్రం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు క్రింది స్థాయి నిజమైన అర్హులకు అందుతున్నాయా లేదా అధికారులు ప్రజాప్రతినిధులు తెలుసుకునేటందుకు గ్రామ దర్శిని, గ్రామ వికాసం కార్యక్రమం తెలుగుదేశం పార్టీ చేపట్టడం జరిగిందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే టందుకు జలవనరుల శాఖామాత్యులు దేవినేని ఉమామహేశ్వరరావు చేస్తున్న క ృషి అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా టిడిపి యువత జిల్లా ఉపాధ్యక్షుడు పజ్జురు వినయ్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రజలు చూపుతున్న ఆదరణ చూసి ప్రతిపక్ష పార్టీ నేతలు ఓర్వలేక పోతున్నారన్నారు.ప్రజల సంక్షేమంను గూర్చి నిరంతరం క ృషి చేసే నాయకులను ప్రజలు,ఓటర్లు ఎప్పటికీ మరువలేరన్నారు.వచ్చే ఎన్నికల్లో దేవినేని ఉమా విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో అత్యధిక మంది యువకులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ, పార్లమెంట్ టికెట్లు స్థానికులకే కేటాయించాలి



బాపట్ల: రానున్న ఎన్నికలలో పోటీ చేయు అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులను స్థానికులనే కేటాయించాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దాసరి శ్యాంబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ జి ఓ హోంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలు స్థానికేతరులకు టిక్కెట్లు కేటాయిస్తున్నట్లు వివిధ పేపర్లలో వార్తలు వస్తున్నాయని అన్నారు. స్థానికేతరులకు టిక్కెట్లు కేటాయిస్తే పార్టీల పరిస్థితి అగోమ్యంగా మారుతుందన్నారు. బాపట్ల అసెంబ్లీ స్థానం కేవలం నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల వారికి మాత్రమే కేటాయించాలని తెలిపారు. అలాగే పార్లమెంట్ సీటు 7 నియోజకవర్గ పరిధిలో వారికే కేటాయించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిటైర్డ్ ఎంప్లాయ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బండికళ్ల బాబురావు మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు బయట అభ్యర్థులకి కేటాయించడం వల్ల స్థానికుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. స్థానికేతరులకు కేటాయిస్తే వారికి సమస్యలు తెలియక ప్రజల సమస్యలు తీర్చలేకపోతున్నారని వాపోయారు. వారు నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని పేర్కొన్నారు. దీనిని పరిగణనలోకి తీసుకుని అన్ని పార్టీ అధిష్ఠానాలు స్థానికులకు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబు, యు.చిట్టిబాబు, రవి, ఎన్. చిట్టిబాబు, వెంకట్రావు, సీహెచ్.రాము తదితరులు పాల్గొన్నారు.

# పిఎంకెవైవి ద్వారా యువత కు నైపుణ్య శిక్షణ

విజయవాడ,అక్టోబర్4: జిప్సం పరిశ్రమలో కొరత పడిన నైపుణ్యం కలిగిన మానవ శక్తిని భర్తీ చేయడానికి రెసిడెన్షియల్ ట్రైనింగ్ మాడ్యూల్ ను డీజీ ఈ అండ్ టి క్రింద అభివ ృద్ధి చేయడం ప్రారంభించామని సెయింట్ గోబెయిన్ ప్రోడక్ట్స్ ఇండియా సీఈఓ వెంకట్ సుబ్రహ్మణ్యన్ తెలిపారు. ఈ కోర్సు ఎస్ ఎస్ డి సి కింద అనుమతించబడిందన్నారు.జిప్రోక్ ఆన్ సైట్ శిక్షణను పి ఎం కె వై వి కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మన్నారు. ఇప్పటికే అనేక మందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. 2013లో జిప్రోక్ ఇండియా డా.కె ఎల్ గార్గ్ ఒకేషనల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ తో భాగస్వామ్యం చేసుకుని నైపుణ్యాభివ ృద్ధి కార్యక్రమాన్ని ఉత్తరప్రదేశ్ లోని లక్నో కేంద్రం ద్వారా ప్రారంభించామని తెలిపారు. జిప్సం పరిశ్రమ కు సంబంధించి ప్రస్తుతం ఎంతో మంది వ్యాపారులకు కేంద్రంగా వెలుగొందుతుందని పేర్కొన్నారు.

# మచిలీపట్నం నుండి సెంట్రల్ పిపి స్థాయికి ఎన్నికైన కూనపరెడ్డి



మచిలీపట్నం, ప్రజాపాలన:– ప్రతిష్టాత్మకమైన న్యాయశాఖ లో అడిషనల్ స్టాండింగ్ గవర్నమెంట్ కౌన్సెల్ లో మన మచిలీపట్నం వాసి ప్రముఖ న్యాయవాది కూనపరెడ్డి. శ్రీనివాస రావు అడిషనల్ పిపి గా ఎన్నికయ్యారు. మొదటి నుండి న్యాయవాది గా అంచెలంచెలుగా ఎదుగుతూ పట్టణం లో ప్రముఖులు గా పేరుగాంచిన శ్రీనివాసరరావు కు పేదల పాలిట పోరాడే లాయర్ గా పేరు. ఎన్నో ఛాలెంజ్ లను ఎదుర్కొంటూ నేడు ఈ స్థాయికి రావడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# యుక్త వయస్కుల్లోని మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

## -ప్రముఖ సైకియాట్రిస్ట్ డా.అయోధ్య

విజయవాడ,అక్టోబర్4: మారుతున్న బహుగోళిక పరిస్థితుల ద ృష్ట్యా నేటి సమాజంలో యుక్త వయస్కుల్లోని మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ప్రముఖ సైకియాట్రీస్ట్ డా.అయోధ్య ఆర్.కె సూచించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు సందర్భంగా సూర్యరావుపేట లోని శ్రీ మానస సైక్రియాటిక్ నర్సింగ్ హోమ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుక్తవయస్సు మానవజాతికి అతి ముఖ్యమైనదని అన్నారు.ప్రపంచంలో సగం మానసిక సమస్యలు జబ్బులు 14 సం. లోపు నుండి 25 ఏళ్ళ లోపు వారికి 75 శాతం కనిపిస్తున్నాయని తెలిపారు. యుక్తవయస్కుల్లో మూడవ అతిపెద్ద జబ్బుగా డిప్రెషన్ గుర్తించ బడుతోందని పేర్కొన్నారు. 15 నుండి 29 వయస్కుల మధ్య ఆత్మహత్య లు రెండవ అతిపెద్ద మరణాలుగా కనిపిస్తున్నాయని తెలిపారు. అధునాతన సాంకేతికత అందుబాటులో కి రావడంతో మానవ సంబంధాలు సన్నగిల్లుతున్నాయని పేర్కొన్నారు. మద్యపానం,మాదకద్రవ్యాలు యువతరానికి మరో శాపంగా మారాయని ,వీటికి బానిసలైన ఆయుష్షు, ఆరోగ్యం,విద్య, డబ్బు,ప్రాణ నష్టం సంభవిస్తున్నాయని తెలిపారు. చెడును దూరంగా,మంచికి దగ్గరగా పిల్లలు ప్రయాణం చేసేలా చర్యలు తీసుకోవడం తో పాటు ప్రేమ విలువలు కూడిన సంస్కారం నేర్పించడంలో తల్లిదండ్రులు, పెద్దలు క ృషి చేయాలని కోరారు. ప్రపంచ మానసిక దినోత్సవం సందర్భంగా మానసిక వ్యాధులు పట్ల యువతలో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టులు అమర్,శ్రావణి,కళ్యాణి, ద్రాక్షాయని,మేనేజర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పార్టీని బలోపేతం పరిచే దిశగా కృషి...యార్లగడ్డ

గన్నవరం.ప్రజాపలన:. పార్టీని బలోపేతం పరిచే దిశగా క ృషి చేస్తున్నట్లు గన్నవరం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకటరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో యార్లగడ్డ జన్మదినవేడుకలు కార్యకర్తలు, అభిమానుల మధ్య జరుపుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గడిచిన 10 నెలలుగా నియోజకవర్గంలో తాను పర్యటించడం జరిగిందన్నారు.

# విశ్వ భారతి డిగ్రీ కాలేజ్‌లో మెగా జాబ్ మేళా



జగ్గయ్యపేట-04అక్టోబర్18(ప్రజాపాలన):ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యంలో యస్.యస్.సి నుండి పీజీ వరకు సాంకేతిక సాధారణ విద్య అర్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కంపెనీల ద్వారా ఉద్యోగములు కల్పించబడుటకు జగ్గయ్యపేట విశ్వభారతి కాలేజీ నందు ఇంటర్వ్యూలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని శాసనసభ్యులు శ్రీరామ్.రాజగోపాల్ (తాతయ్య) సందర్శించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ బద్రి నారాయణ,చారుగండ్ల.కొండా,తిరుపతి రావు,రమేష్ ,వై.రోసి రెడ్డి,సెంటర్ ఫర్ పీప్స్ ఫారెస్ట్రీ మండల సమన్వయ కర్త రాజేశ్వరావు స్కిల్ మిత్రలు వివిధ కంపెనీల మరియు నిరుద్యోగ యువతీ యువకులు విశ్వభారతి కాలేజీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు,సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైనారు,ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను జారీ చెయ్యటం జరిగినది.

# కోగంటి బాబు జన్మదిన వేడుకలు



కంచికచర్ల అక్టోబర్ 3 ప్రజాపాలన మండల టిడిపి అధ్యక్షులు జెడ్పీటీసీ సభ్యులు.కోగం టి బాబు 50వ జన్మదిన వేడుకలు మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, కోగంటి యూ త్, కేబుల్ ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక వ సంత కాలనీ ఉర్దూ పాఠశాల నందు గురు వారం ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా మండల అధ్యక్షులు షేక్ రఫీ మాట్లా డుతూ కనపడని దేవుడి కన్న అనుక్షణం కార్యకర్తలకు అన్నా అని పిలవడం తోనే ప్ర త్యక్షమయ్యే అన్న కోగంటి బాబుఅన్న అని ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలన్నారు.వాసవి క్లబ్ వాసవి యు వసేన అధ్యక్షులు జూలూరి విశ్వనాథం కో గంటి బాబు పుట్టినరోజు సందర్భంగా ప్రధా న రహదారిపై ఉన్న తమ షాపు వద్ద ప్రజ లకు స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పల్నాటి పుల్లయ్య, షేక్ గౌస్, నాగుల్ మీరా, నాందేడ్ క ృష్ణ రామారావు,సాయి తదితర లు పాల్గొన్నారు.

# పరిశోధనలపై ఆసక్తితో సైన్స్ అభివృద్ధి

రాజానగరం: విద్యార్థులలో పరిశోధనలపై ఆసక్తి పెరిగితేనే సైన్స్ అభివ ృద్ధి సాధ్య పడుతుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎమ్.ముత్యాలునాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్స్(ఏపీఏఎస్), సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వై.నాయుడమ్మ లెక్చర్ కార్యక్రమం బుధవారం నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య ముత్యాలునాయుడు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎక్కువ పరిశోధనలు జరగాలని, అపుడే సమాజంలో అభివ ృద్ధి సాధ్యపడుతుందన్నారు. సైన్స్ పరిశోధనల్లో నాయుడమ్మ చేసిన సేవలు ఎంతో ప్రయోజనకరమైనవన్నారు. వారి క ృషి ఫలితంగానే శాస్త్ర విజ్ఞానంలో పరిశోధనలు జరిగి అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో సాంకేతిక అభివ ృద్ధి పెరిగినప్పటికీ మరింత పెరగాలని అభిప్రాయపడ్డారు.

# తెలుగుదేశం పార్టీతోనే యువత అభివృద్ధి సాధ్యం

## మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు కితాబు



జి.కొండూరు:(ప్రజాపాలన):మండల కేంద్రమైన జి.కొండూరు లో గురువారం మైలవరం మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ వెంకట నరసింహారావు పత్రికాముఖంగా మాట్లాడుతూ ఏ దేశమైనా,ఏ రాష్ట్రమైనా, ఏ ప్రాంతమైనా అభివ ృద్ధి చెందాలంటే యువతతోనే సాధ్యపడుతుందన్నారు సమాజం మార్పు కోసం నేటి యువత కంకణం కట్టుకోవాలన్నారు.అలాంటి యువత అభివ ృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం క ృషి చేస్తూ ఉండటం అభినందనీయమన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిరుద్యోగ యువతకు 2కోట్లు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని,గత ఎన్నికల్లో వాగ్దానాలు చేయడం జరిగిందని, అలాగే ప్రతి కుటుంబానికి 15 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తానని చెప్పారని,అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ఏరు దాటే దాకా ఓడ మల్లయ్య-ఏరు దాటిన తరువాత బోడి మల్లయ్య అన్న చందంగా నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఆంధ్ర ,తెలంగాణ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగా హైదరాబాద్ సమగ్రాభివ ృద్ధి కోసం ఎంతో క ృషి చేశారని,దేశవిదేశాల్లో ఉన్న ఎందరో పారిశ్రామిక వేత్తలు చంద్రబాబును చూసి అనేక పరిశ్రమలు హైదరాబాదులో నెలకొల్పారన్నారు. రాష్ట్రం విడిపోయాక మరలా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పట్టుదల అమరావతి రాజధాని నిర్మాణంకు కేంద్ర ప్రభుత్వం సహకరించినప్పటికీ పట్టుదలని విక్రమార్కుడిలాగా అమరావతి రాజధాని నిర్మాణం కు నిరంతరం క ృషి చేస్తూ వుండటం అభినందనీయమన్నారు.అలాగే రాష్ట్రంలో వున్న నిరుద్యోగులకు కాల్ సెంటర్లో,పలు పరిశ్రమల్లోనూ ఉద్యోగావకాశాలు కల్పిస్తునే పలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగ యువతకు ప్రతి నెలా 1000రూపాయలు చొప్పున 10 లక్షల మంది నిరుద్యోగులకు చంద్రన్న యువనేస్తం పేరుతో చంద్రబాబు నాయుడు యువతకు ఆర్థికంగా తోడ్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ సమాజంలో మార్పు తీసుకురావాలంటే యువతతోనే సాధ్యపడుతుందని ఉద్దేశంతో చంద్రబాబునాయుడు చంద్రన్న యువ నేస్తం పథకాలను ప్రవేశపెట్టారని ఈ అవకాశంను నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకోవాలని మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ వెంకట నరసింహారావు కోరారు.

# సంక్షేమ పథకాలు మార్పులకు అందించడమే గ్రామ దర్శని ధ్యేయం

## ఎండిఓ లక్ష్మీకుమారి



జి.కొండూరు:(ప్రజాపాలన):మండల కేంద్రమైన జి.కొండూరు లో 12 వార్డులో గురువారం ఎం డి ఓ బి.యమ్ లక్ష్మీకుమారి కుమారి అధ్యక్షతన గ్రామదర్శిని, గ్రామ వికాసం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు పలువురు లబ్ధిదారులు పాల్గొనగా, ఈ సందర్భంగా ఎమ్.డి.ఓ బి.యమ్ లక్ష్మీ కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా అని తెలుసుకునేందుకు ప్రతి గురువారం,శుక్రవారం రోజుల్లో గ్రామదర్శిని,గ్రామ వికాసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో లబ్ధిదారులకు పక్కా ఇళ్లు, పెన్షన్లు,మరుగు దొడ్లు, గ్యాస్ కనెక్షన్లు రుణాలు,విద్య ఆరోగ్య క్రిందిస్థాయిలో సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడటమే గ్రామదర్శిని ప్రధాన ధ్యేయమన్నారు.ఇప్పటికే గ్రామంలో వ ృద్ధాప్య పెన్షన్ 177,చేనేత పెన్షన్లు 2, వితంతువు 37 అభయ ఆస్తం క్రింద29,వికలాంగులకు 89,కల్లుగీత కార్మికులకు 31,మొత్తం 722 మందికి ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు పెన్షన్ కార్డులను ఎండిఓ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి యన్. కుసుమ సిబ్బంది చందా ఏడుకొండలు పలువురు లబ్ధిదారుల తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ లేకుండానే ఫ్లెక్సీల తొలగింపు అమానుషం

## వైఎస్ఆర్ సీపీ నేతలు ఆవేదన





జి.కొండూరు:(ప్రజాపాలన):మండల కేంద్రమైన జి.కొండూరులో స్థానిక పోలీసులు ఎలాంటి ఎన్నికల కోడ్ నిబంధనలు లేనప్పటికీ గ్రామంలో ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించడంపై మండలంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన చెందుతున్నారు. పోలీసులు ప్రతిపక్షంపై వివక్ష చూపుతూ అధికార పార్టీ నేతలు చెప్పిన విధంగానే చేస్తున్నారని వైఎస్ఆర్ సీపీ నేతలు బహిరంగంగానే పోలీసులను విమర్శిస్తున్నారు.మండల కేంద్రం జి.కొండూరు లో గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లు పార్థసారథి,వసంత క ృష్ణ ప్రసాద్ తదితరులు జి.కొండూరు రాక సందర్భంగా మండల వైఎస్సార్సీపీ నేతలు పలు బ్యానర్లు,పలు ఫెక్సీలు గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని,ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఎవరికి ఆటంకం లేనప్పటికీ కక్ష సాధింపుతో అధికార పార్టీ నాయకులు పోలీసులతో ఫెక్సీలను తొలగించడం అమానుషం అన్నార గ్రామంలో కొన్ని ఇంటి నివాసాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద,పెద్ద ఫ్లెక్సీ బ్యానర్లు వున్నప్పటికీ వాటిని తొలగించుకుండా ప్రతిపక్ష పార్టీ నాయకుల ఫెక్సీలను తొలగించడం అమానుషమన్నారు .ఈ విషయంపై ఎస్.ఐ మహమ్మద్ అశ్విక్ ప్రజాపాలన విలేకరి వివరణ కోరగా ఎస్. ఐ. అశ్విక్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు జాగ్రత్త లో భాగంగా ఫెక్సీలను తొలగిస్తున్నామని ఏ పార్టీ నాయకులు చెప్పిన విధంగా మేము పని చేయడం లేదన్నారు.

# సంతానం కలగలేదని వివాహిత ఆత్మహత్య

పలాస: తల్లిని కావాలని ఆ వివాహిత ఆరాటపడింది.. వివాహమై 11 ఏళ్లయినా సంతానం కలగలేదు. ఎందరో వైద్యులను చూపించినా ఫలితం లేదు. దీంతో తీవ్ర మనోవేదనతో చివరకు సూసైడ్ నోట్ రాసి బలవన్మరణానికి పాల్పడింది. పలాస పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ వెనుక ఉన్న ఏటీఎం అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న ఎంపీ సత్యనారాయణ భార్య నాగ వెంకటకనకదుర్గ (30) ఆత్మహత్య చేసుకుంది. ఏలూరు పట్టణానికి చెందిన కనకదుర్గకు 11 ఏళ్ల క్రితం తాడేపల్లిగూడెంకు చెందిన సత్యనారాయణతో వివాహమైంది.సత్య నారాయణ స్థానిక పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌లో సీనియర్ ఇంజనీరింగ్‌గా రెండేళ్ల నుంచి పని చేస్తున్నారు. ఎప్పటిలాగే భార్యా భర్తలు మంగళవారం రాత్రి భోజనాలు చేశారు. అనంతరం సత్య నారాయణ తన ల్యాప్‌టాప్‌లో కార్యాలయ పనుల విషయమై నిమగ్నమవగా కనకదుర్గ పక్క గదిలో నిద్రకు ఉపక్రమించింది. సత్యనారాయణ వేకువజామున నిద్రలేచి తన భార్యను పిలవగా ఆమె ఎంతకీ రాకపోవడంతో గదిలోకి వెళ్లి చూశాడు.

# నివేశనస్థలాల మంజూరు కోసం వినతిపత్రం



వీరులపాడు4అక్టోబర్.ప్రజాపాలన:ఇళ్ల స్థలాల కోసం జుజ్జూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మికులు మరియు పేదలు వీ రులపాడు తాసిల్దార్ షేక్ లతి పాషాకు విన తి పత్రం అందజేశారు. గ్రామములో సర్వే నెంబరు 3401 లో ప్రభుత్వ గ్రామ కంఠం భూమి ఉన్నది. ఈ భూమిని ప్రభుత్వ అధి కారులు సర్వే నిర్వహించి అర్హులైన పేద వా రికి మంజూరు చేయాలని కార్మిక సంఘం సిపిఎం నాయకులు తాసిల్దార్ ను కోరారు. అర్జీ సేకరించిన తాసిల్దార్ ఈ భూమినిసర్వే నిర్వహించి అర్హులైన పేదలకు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మరియు రంగా పురం గ్రామములో ఇళ్ల స్థలాల కోసం కేటా యించిన భూమిని లబ్ధిదారులకు కిషన్ చూపించాలని కోరారు ఈ భూమిలో రోడ్లు తాగునీరు విద్యా సౌకర్యాలు ఆ దారి సౌక ర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయ కులు మంగళ పూడి సుందర్రావు సిపిఎం మండల పార్టీ కార్యదర్శి చాట్ల రవి మంజు ల శ్రీదేవి తిరుపతమ్మ రామారావు తదిత రులు.

## ప్రియదర్శినిలో బాక్సింగ్ పోటీలు ప్రారంభం

దుగ్గిరాల అక్టోబర్ 4 ప్రజాపరిపాలన:-మండలంలోని చింతలపూడిలోనిలో ఉన్న ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళశాలలో బుధవారం జిల్లా స్థాయి అండర్-19 బాక్సింగ్ పోటీలకు ఎంపికలు నిర్వహించారు. పోటీలను తెనాలి డీఎస్పీ స్నేహిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గోనడం హర్షణీయమన్నారు. బాక్సింగ్ క్రీడాభివృద్దికి కృషి చేస్తున్న తెనాలి దుఅర్దై అసోసియేషన్,గుంటూరు బాక్సింగ్ అసోసియేషన్లను డీఎస్పీ అభినందించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కళశాల చైర్మన్ చందు రామారావు మాట్లాడుతూ కళాశాలలో బాక్సింగ్ పోటీలు ఏర్పాటుకు అవకాశం రావడం సంతోషకరమన్నారు. తెనాలి, నరసరావుపేట,గుంటూరుకు చెందిన క్రీడాకారులు బాక్సింగ్ పోటీల్లో పాల్గోన్నారు. ఉదయకుమార్,కోసనా వేణుగోపాల్,కొసనా రఘునాధనాయుడు,యేపూరి హరిపూర్ణప్రసాద్,లక్ష్మీ పతి,గోపాలం శ్రీనివాసరావు,పాలడుగు శ్రీనివాసరావు,దివ్వెల వెంకయ్యనాయుడు,పీడీ సాయిబాబా,డి.సందీప్ తదితరులు పాల్గోన్నారు. నాలుగు కేటగిరిల్లో ఆరుగురిని జిల్లా స్థాయికి ఎంపిక చేశారు.

## కొలకలూరు జడ్పీ హైస్కూల్లో వాటర్‌ప్లాంట్

దుగ్గిరాల అక్టోబర్ 4 ప్రజాపరిపాలన:-స్థానిక కాంటినెంటల్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటుతోపాటు,400 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను బుధవారం పంపిణీ చేశారు. కొలకలూరు గ్రామం జడ్పీహైస్కూల్లో రూ.1.40 లక్షలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఫ్యాక్టరీ మేనేజర్లు పైనేని చినరంగప్ప,సూర్యచంద్రబాబు ప్రారంభించారు. అనంతరం 400 మంది విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు అందించారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు వకృత్వం,వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హెచ్ఎం శోభాదేవి,వీఆర్వో బొబ్బా మురళీమోహన్, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## వాటర్ ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం

దుగ్గిరాల అక్టోబర్ 4 ప్రజాపరిపాలన:-పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని జనసేన రాష్ట్ర కో-ఆర్డినేటర్ చిల్లపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలో పెదకొండూరు దాతల ఆర్థిక సాయం రూ.80 వేలతో జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను చిల్లపల్లి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జనసేన కార్యకర్తలు ముందుకురావడం హర్షణీయమన్నారు. గ్రామానికి చెందిన ఎన్నారై పట్టెల శివశంకర్,ఏటూరు పెదకొండూరు గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఉగ్గిరాల సీతారామయ్య,తోటపిచ్చయ్య,హెచ్ఎం టి.శ్రీధర్,జనసేన నేతలు చందు రామకృష్ణ,మణికంఠ,భాస్కర్,చంటి,శివమణి తదితరులు పాల్గోన్నారు.

# శారీరక ఆరోగ్యం కంటే మానసిక ఆరోగ్యమే ముఖ్యం

విజయవాడ:శారీరక ఆరోగ్యం కంటే మానసిక ఆరోగ్యమే ముఖ్యమని శ్రీ మానస సైకిఆర్టిక్ నర్సింగ్ హోమ్ న్యూరో సైకిఆర్టిస్ట్ వైద్య నిపుణులు ఆర్ కె అయోధ్య తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా గురువారం సూర్యారావుపేట చిలుకు దుర్గయ్య వీధిలో నున్న శ్రీ మానస సైకిఆర్టిక్ నర్సింగ్ హోమ్ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 4 నుండి 10వతేదీ వరకు ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు జరుగుతాయన్నారు. ఈ వారం రోజులలో ప్రపంచవ్యాప్తంగా మానసిక వైద్యులు, ఈ రంగానికి చెందిన ఇతరులు మానసిక ఆరోగ్యం గురించి ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారన్నారు. ఈ సంవత్సరం వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ మెంటల్ హెల్త్ ఇచ్చిన నినాదం మేరకు "యంగ్ పీపుల్ అండ్ హెల్త్ ఇన్ ఏ చేంజింగ్ వరల్డ్" నినాదంతో ముందుకు వెళుతున్నామన్నారు. మారుతున్న బహుగోలిక పరిస్థితులు నేటి సమాజంలో యుక్త వయస్సులలో మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత వహించాలని సూచించారు. యుక్త వయస్సులలో డిప్రెషన్ మూడవ అతి పెద్ద జబ్బుగా గుర్తించబడుతున్నారు. 15సంవత్సరాల నుండి 29 లోపు



వయస్సుల మధ్య ఆత్మహత్యలు రెండవ అతిపెద్ద మరణాలు గా కనిపిస్తున్నాయన్నారు. ఆ వయసులో వొత్తిడి పెరిగిపోతుందని ఈ వొత్తిడిని తగ్గించుకోవాలంటే వైద్యుడిని సంప్రదించాలన్నారు.

# బాల్య వివాహాలు అత్యాచారం కంటే అత్యంత నేరం



ఒంగోలు:అక్టోబరు4(ప్రజాపాలన)త్రిపురాంతకం,విలేకరుబాల్య వివాహం అత్యాచారం కంటే అత్యంత దారుణమైనదని దీన్ని పూర్తిగా నిర్మూలించ అవసరం ఉందని సొసైటీ ఫర్ ఫాస్ట్ జస్టిస్ అధ్యక్షుడు యం. కిసోర్ కుమార్ అన్నారు. ప్రకాశం జిల్లా కరేడు,గ్రామంలోని ఎస్టీ కాలనీలో కాలనీ వాసులకు సరస్వతి వెల్ఫేర్ సొసైటి సహకారం తో ఏర్పాటు చేసిన బాల్య వివాహ నిర్మూలన ఉద్యమ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాలనీలో బలవంతపు బాల్య వివాహాలపై అవగాహనా ర్యాలీ ని నిర్వహించిన అనంతరం కాలనీ లోని మండల పరిషత్ స్కూలు ఆవరణలో అవగాహనా సదస్సుల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే పెండ్లి చేయటం వల్ల తమ విద్యను కొనసాగించలేకపోతున్నారని,శారీరక హింసలకు, సుఖవ్యాధులకు గురై కాన్పు సమయంలో గర్భివతులైన బాలలు తరచు మరణిస్తుంటున్నారని ఆయన అన్నారు. బాల్య వివాహం అంటే యుక్తవయసు రాకముందే బాల్య దశలోనే చేసే వివాహమని 18 సంవత్సరాల బాలికలకు 21 సంవత్సరాల వివకునికి వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలు జరిపితే రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధిస్తారని ఆయన అన్నారు. ఎక్కువగా బాల్య వివాహాలు షెడ్యూల్ కులాలు, తెగల కమ్యూనిటీ లందు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, యం.గోపాల కృష్ణ, యం.శ్రీనివాసరావు, మధనరావు,మరియు అంబేద్కర్ పీపుల్స్ జే.ఏ.సి సభ్యులు యం.బెంజమిన్, రజనీకాంత్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్‌తో సంబంధం లేకుండా నిరుద్యోగ భృతి ఇవ్వాలి

త్రిపురాంతకం:అక్టోబరు4(ప్రజాపాలన)వికలాంగులకు పింఛన్ తో సంబంధం లేకుండా నిరుద్యోగభృతి చెల్లించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఉదయం త్రిపురాంతకం లోని విహెచ్ పియస్ మండల అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గుమ్మ రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని అన్నారు. వికలాంగులకు ఇంటి స్థలాలు, పక్కాగృహాలు,బ్యాంకు రుణాలు, మొదలైన ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయాలని కోరారు. పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా రూ.5000 పింఛన్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో విహెచ్ పియస్ నాయకులు పి.పాలంకయ్య,యస్.కె.జిలేఖా,ఎ ె.మీరబి,యస్.కె. మస్తాన్ వలీ, పి.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు అందించాలి: ఏడీ

చిత్తూరు: రైతులకు నాణ్యమైన అధిక దిగుబడుల సాధనకు విత్తనమే ప్రధానం.. రబీ సాగు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించి మంచి దిగుబడులకు దోహదపడాలని వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు రవికుమార్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో.. ఏడీలతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభమైందని.. రైతులకు అవసరమైన వరి, వేరుసెనగ, మొక్కజొన్న తదితర విత్తనాలను ముందుగానే సరఫరా చేసి సకాలంలో అందజేయాలన్నారు. నాణ్యమైన విత్తనాల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. విత్తన నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎక్కడైనా నాణ్యత లోపిస్తే సంబంధిత అధికారులు, డీలర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తనాల కొరత లేదని.. అవసరమైనన్ని విత్తనాలు సరఫరా చేస్తామని స్పష్టం చేశారు.

## ఎత్తిపోతల వల్ల 17 వేల ఎకరాలకు లబ్ది :ఎమ్మెల్సీ అన్నం సతీష్



బాపట్ల రూరల్ (ప్రజాపాలన): పట్టణంలోని ఈస్ట్ శ్వాంప్ డ్రైనేజీలోని వృధాగా పోతున్న నీటిని మోటార్ల ద్వారా పిటి ఛానెల్ కు మళ్లించటం ద్వారా సుమారు 17 వేల ఎకరాలకు లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. గురువారం ఆయన మాజీ ఎమ్మెల్యే మంతెన అనంత వర్మతో కలిసి నీటిని చేర్చు ఇంజన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతన్నకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టిసీమను పూర్తి చేశారని అదే స్ఫూర్తితో బాపట్ల నియోజకవర్గ పరిదిలోని ఏ ఒక్క ఎకరా కూడా ఎండిపోకూడదనే లక్ష్యంతో సముద్రంలోకి వృధాగా నీటిని పోనియ్యకుండా మోటార్ల ద్వారా వ్యవసాయ సాగుకు అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతు సంక్షేమం కోసం 24 వేల కోట్ల రూపాయలతో రైతు రుణ మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగున్నరేళ్లలో రైతులు సకాలంలో పంటలు పండిస్తున్నారని తెలిపారు. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా వేల కోట్ల రూపాయలతో పట్టిసీమను పూర్తిచేశారని, ఎన్ని కష్టాలు ఎదురైన పోలవరాన్ని నిర్మించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమచ్చ అంజనేయరాజు,నక్కల వెంకటస్వామి,తోట నారాయణ తెదేపా నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# చిన్ని

# చిట్టి చీమలు... పుట్టెడు సంగతులు!



హల్లో నేస్తాలూ! నేనే గండు చీమను. మీరు ఎప్పుడ్కెనా మీ తాతయ్య దగ్గర రాజుగారి కథలు విన్నారా? రాజు, రాణి, పేద్ద అంతఃపురం, దానిలో బోలెడు గదులూ, వాటికి కాపలాగా భటులూ... ఇలా సాగుతుంటాయి కదూ ఆ కథలు. నా జీవిత కథ అంతకంటే అద్దిరిపోతుంది మరి. ఓ సారి చదివేద్దురూ! నేనో రాణీ చీమను. అంటే నాకూ అంతఃపురం, సామ్రాజ్యం, సైనికులు ఇలా అన్నీ ఉంటాయి. ముందు నా అంతఃపుర విశేషాలు చెబుతానే. నా చీమల పుట్టే నా అంతఃపురం. లోపల తికమక దారులుంటాయి. వాటిలోంచి వెళితే బోలెడు గదులుంటాయి. మీకు పడుకోవడానికి, వండుకోవడానికి, భోజనం చేయడానికి.. వేరు వేరు గదులుంటాయి కదా. నా పుట్టలోనూ అంతే. నేను రాణీని కాబట్టి నా కోసం ఓ ప్రత్యేక గదుంటుంది. ఇంకా.. ఆహారం దాచుకోవడానికి ఒకటి, నా చీమ పిల్లల కోసం ఒకటి, నా గుడ్లు పొదగడానికి ఒకటి... ఇలా ఒక్కో గదికీ ఒక్కో ప్రత్యేకత. నా గుడ్డు నుంచి నేరుగా పిల్ల బయటకు రాదు. అది ముందు లార్వా, ప్యూపాగా మారిన తర్వాత బుడిబుడి అడుగులేస్తూ చీమపిల్ల బయటకొస్తుంది. అప్పటి వరకూ లార్వా, ప్యూపాల్ని చాలా భద్రంగా చూసుకోవాల్సిందే. ఆ దశల్లో అవి గబుక్కున కదల్లేవు, మెదల్లేవు. అందుకే పుట్ట అట్టడుగున ఉన్న గది వాటిదన్న మాట. శత్రువేదైనా సరే మాకు కనిపించకుండా వాటి దగ్గరకు పోనే పోలేదు.

మేమూ మాట్లాడుకుంటాం...మాకు చెవులుండవు. అంటే ఏం వినపడదని అనుకుంటున్నారేమో. మేమూ ఒకలాంటి రసాయనాన్ని విడుదల చేసి ఒకరితో ఒకరు మాట్లాడుకుంటాం. 'ప్రమాదంలో ఉన్నాం, దాడి చెయ్యండి, ఓ దగ్గర బోలెడు ఆహారం ఉంది, రండి దారి చూపిస్తాను'లాంటివి మాట్లాడుకోవడానికి వేరు వేరు మొత్తాల్లో రసాయనాల్ని విడుదల చేసుకుంటాం. దాని ఆధారంగా అవతల చీమ ఏం చెబుతుందో తెలుసుకుంటామన్నమాట. ఇక మాకు రెండు బొజ్జలుంటాయి. మేం తినే ఆహారానికి ఒకటి. పక్కవాటికి పంచిపెట్టే ఆహారాన్ని దాచేందుకు మరోటన్నమాట. 'పరోపకారార్థం ఇదం శరీరం' అని మీరే అంటుంటారు కదా మరి. మాకూ వూపిరితిత్తులే ఉండవసలు. స్పిరకిల్స్ అనే భాగాల ద్వారా శరీరం మొత్తానికీ ఆక్సిజన్‌ని పంపిచేస్తాం.

బాధ్యతలు పంచుకుంటాం...మేము బతకాలంటే తిండి సంపాదించాలి. సంతతిని అభివృద్ధి చేసుకోవాలంటే గుడ్లు పెట్టి, పిల్లల్ని పెంచాలి. వాటిని పెద్దయ్యే వరకూ అపురూపంగా చూసుకోవాలి. ఎన్ని పనులుంటాయనీ! అయితే మీ ఇంట్లో అమ్మా, నాన్నా, మీరూ చెరో పనీ పంచుకున్నట్టే మా పుట్టలోనూ బాధ్యతల్ని అంతా పంచుకుంటాం. అదెలాగో తెలుసా? మాలో పెద్ద చీమలకు రెక్కలొస్తాయి. వాటిలో పెద్ద ఆడ చీమ రాణి అన్నమాట. నా పుట్టలో అయితే నేనే. గుడ్లు పెట్టడమే నా పని. ఇంకా పుట్టలో ఉన్న అన్నింటికీ నేనే పెద్ద దిక్కు. ఇక పెద్ద మగ చీమలన్నీ చిన్న పిల్లల్ని జాగ్రత్తగా పెంచుతాయి. మిగిలిన ఆడ చీమల్ని సైనిక చీమలంటారు. అవన్నీ బయటకెళ్లి తిండి పట్టుకొస్తాయి. పుట్టకు కాపలాగా ఉంటాయి.

# ఎవరి తోక గొప్ప?



ఒకసారి అడవిలో పక్షులు, జంతువులూ కలిసి వినోద కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాయి. అందులో భాగంగా రకరకాల పోటీలు పెట్టుకుని గెలుపొందిన వారికి బహుమతులు కూడా ఇవ్వాలని నిర్ణయించుకున్నాయి. కొన్ని పోటీలు జరుగుతుండగా ఒక్కసారిగా ఆకాశం మబ్బు పట్టి వాన కురవడం మొదలైంది. ఇంతలో ఒక నెమలి పురివిప్పి నాట్యం చేస్తూ 'ఇదిగో నా తోక చూశారా... ఎంత అందంగా ఉన్నదో, నెమలి కన్నులు ఎంత మనోహరంగా ఉన్నాయో చూడండి... నిజానికి నా తోకకివ్వాలి పెద్ద బహుమతి' అంటూ గట్టిగా అరిచింది.

'చాల్లే ఆగు ఆగు వాన పడితేనే గానీ తెరచుకోని తోక నీది, అసలు తోకంటే నాది... దీనికి చరిత్ర ఉంది శ్రీరాముడు వారధి కట్టినప్పుడు ఈ తోక తోటే సాయం చేశాను మెచ్చుకుని నా మేని మీద మూడు చారలు కూడా గీశాడు రాముడు.. నా తోకకివ్వాలి బహుమతి అంది ఉడుత.'

'ఎలాగూ చర్చ తోకల మీదికి మళ్లింది కనుక తోక పోటీ పెట్టుకుందాం... ఈ పోటీలో పాల్గొనేవారు తమ తోక గొప్ప గురించి చెప్పి అందరినీ మెప్పించగలగాలి, ఈ పోటీకి న్యాయ నిర్ణేత ఏనుగు అంటూ ప్రకటించింది మేక. అన్నీ సరే అంటూ ఒప్పుకున్నాయి.

ఒక నాగుపాము వచ్చి 'నా తోక చూశారా ఎంత బాగుందో... దీనిని ఎవరు తొక్కినా వెంటనే నాకు కోపం వస్తుంది. నా తోక తొక్కిన వాడికి కాటు తప్పదు.. ఇదే గొప్ప' అంది.

ఇంతలో గుర్రం అందుకుని 'నా తోక కుచ్చులు చూశారా ఆడవాళ్లు జడలు కూడా నా తోక చూసి మార్చుకున్నారు. ఇదే గొప్పది' అంది. ఒక మూల నుంచి వచ్చిన ఉడుము 'నా తోకకి సమానమైంది లేనే లేదు... ఇది పట్టుకుని సైనికులు కోట గోడలు కూడా ఎక్కారు... ఇంత దృఢమైన తోకకి బహుమతినివ్వల్సిందే' అంది.

చెట్టు కొమ్మల మీద నుంచి చెంగుమని దూకి ఒక కోతి 'అసలు ఈ తోక చూడండి... దీనికి నిప్పు పెట్టినందుకు లంకని మొత్తం కాల్చేశాడు మా ఆంజనేయుడు... రామాయణాన్ని సృష్టించిన ఇంత మంచి తోక ఇంకెక్కడ దొరుకుతుంది మీకు?' అంటూ రెట్టించింది వానరం.

ఈ పోటీని అంతవరకూ గమనిస్తున్న ఓ బల్లి కిసుక్కున నవ్వింది. ఏనుగుకు ఒక్కసారి పట్టరాని కోపం వచ్చింది. 'ఏయ్ బల్లీ మా తోకంతలేవు ఈ పోటీ చూసి నీకు నవ్వు వస్తోందా... వెళ్లు అంటూ గద్దించింది' దానికి జవాబుగా బల్లి 'క్షమించండి ఏనుగు గారూ... నేను ఎగతాళిగా నవ్వలేదు... ప్రాణాపాయం సంభవించినప్పుడు పాత తోకని వదిలి మళ్లీ కొత్త తోక పొందడం మా బల్లులకున్న వరం... ప్రాణాలు కాపాడగలిగే మా తోక ముందు ఈ తోకలన్నీ ఏపాటివి... అనిపించి నవ్వు వచ్చింది... నన్ను మన్నించండి' అంది.

ఒక్కసారిగా అన్నీ కలిసి బల్లి వైపు ఆశ్చర్యంగా చూసాయ్. చప్పట్ల వర్షం కురిసింది. ఏనుగు బల్లిని విజేతగా ప్రకటించింది.

## దారి కనుక్కోండి



## రంగులు వేయండి



# నింగి సింగారం... రంగుల సోయగం!



మిన్ను... రంగులద్దుకుంటుంది... చీకటి... వెలుగులు సంతరించుకుంటుంది... అందరినీ ఆశ్చర్యపరుస్తుంది... అసలు ఎక్కడ? ఏంటా వింత?

ఆకాశంలో ఎప్పుడో ఓ సారి ఇంద్ర ధనుస్సు వస్తేనే మనం ఆనందంగా చూసేస్తాం. అప్పుడప్పుడూ పెళ్లిళ్లకో, వేడుకలకో లైటింగ్ పెడితేనే అక్కడంతా తిరిగి సంతోషపడిపోతాం. అవును. నిజంగానే వర్ణాలు మనల్ని అబ్బురపరుస్తాయి. మరేమో కొన్ని చోట్ల కొన్ని రాత్రిళ్లు భలేగా ఉంటాయ్! మధ్యరాత్రికొచ్చే సరికి ఆకాశం రంగులతో నిండిపోతుంది. ఆ మధ్యలో మినుకు మినుకుమంటూ నక్షత్రాలు మెరిసిపోతుంటాయి. ఆ వెలుగు జిలుగుల్లో చీకటి చిన్నబోతుంది. చూసిన కళ్లకు 'ఆకాశం వేడుకలేమైనా చేసుకుంటోందేమో' అనిపించేస్తుంది. ఈ వింత కొన్ని చోట్ల, కొన్ని సార్లు మాత్రమే కనిపిస్తుంది. ఒక ప్రత్యేకమైన వాతావరణ తీరు ఇది.

– ఇదెలా ఏర్పడుతుందంటే... గుండ్రంగా ఉన్న మన భూమికి పైనా, కిందా... ఉత్తర, దక్షిణ ధ్రువాలు ఉంటాయి కదా. వాటి చుట్టూ అయస్కాంత క్షేత్రం ఉంటుంది. అక్కడ కొన్ని రోజులకోసారి ఓ రంగుల వృత్తం ఏర్పడుతుంది.

దీన్నే అరోరా, అరోరా ఓవల్, నార్తర్న్ లైట్స్, సౌత్రన్ లైట్స్, పోలార్ లైట్స్, అరోరా బోరైలీస్...లాంటి పేర్లతో పిలిచేస్తారు.

– ఈ అరోరా ఏర్పడినప్పుడు ధ్రువాల వైపున్న దేశాల్లో రాత్రిళ్లు ఆకాశం వెలుగులీనుతుంది. పచ్చ, నీలం, ఎరుపు, పసుపు, గులాబీ... ఇలా ఎన్నెన్నో వన్నెల్లో కనువిందు చేస్తుంది. దీంతో అక్కడకు బోలెడు మంది పర్యాటకులు రాత్రిళ్లు బస చేసేందుకు పయనమవుతారు.

– ఉత్తరాన ఆర్కిటిక్ వలయానికి దగ్గరగా ఉండే ప్రాంతాలు, దక్షిణాన అంటార్కిటికాకు దగ్గరగా ఉండే దేశాల ప్రాంతాల్లో ఈ చమక్కులు కనిపించేస్తాయి. కెనడా, అమెరికా, స్వీడన్, గ్రీన్‌లాండ్, రష్యా.. తదితర దేశాల్లో వీటిని చూడొచ్చు.

– ఇంతకీ ఈ అరోరా ఎందుకు ఏర్పడుతుంది అనేది మనం తెలుసుకోవాల్సిందే. సూర్యుడి దగ్గర వాతావరణంలో ఛార్జ్ అయిన కణాలు భూవాతావరణం వైపు ప్రయాణిస్తాయి. మన ఉత్తర, దక్షిణ ధ్రువాల దగ్గర అయస్కాంత క్షేత్రాలుంటాయని చెప్పుకొన్నాం కదా. అక్కడ వాయు కణాలతో, సూర్యుని వైపు నుంచి వచ్చిన కణాలు ఒకదానికొకటి కలిసి చర్య జరుపుతాయి. దాని వల్లే ఈ రంగుల రింగులు ధ్రువాల దగ్గర చుట్టూ ఏర్పడతాయి.

– ఎక్కువగా సెప్టెంబరు, ఏప్రిల్ నెలల్లో ఈ తీరును చూడొచ్చు. అరుదుగా మిగిలిన నెలల్లోనూ కనువిందు చేస్తుంది.

– అంతరిక్షం నుంచి చూసినా భూమిపై ఈ రంగులు స్పష్టంగా కనిపించేస్తాయి.

– భూ వాతావరణంలో ఉన్న ఆక్సిజన్, నైట్రోజన్, వేరు వేరు వాయు కణాలు చర్యలు జరపడం వల్లే ఆకాశంలో ఇలా వేరువేరు వర్ణాలు ఏర్పడతాయట.

# నిబంధనలు పాటించని తెట్టు బ్రాందీ షాపు నిర్వాహకులు

ఎస్.కె.యం. బాషా, కందుకూరు ఇన్‌ఛార్జి

మద్యం దుకాణాన్ని వేకువజాము 3.30 గంటలకు తీస్తారు. రాత్రి 12.30 గంటల తరువాత షాపును మూతవేస్తారు, ఈ మధ్య షాపు పరిధిల్లో బెల్టు షాపులు వందల సంఖ్యల్లో బ్రాందీ షాపుల నిర్వాహకులు ఆయా గ్రామాల్లోని బెల్టు షాపులకు మద్యం బాటిళ్ల సరఫరా, మామూళ్ల మత్తులో జోగుతున్నా ఎక్సైజు శాఖాధికారులు మద్యం బాటిళ్లపై ఉన్న ఎం.ఆర్.పి. రేట్ల కంటే మందుబాబుల వద్ద అదనంగా వసూలు చేస్తున్నారు. ఇదీ తెట్టు బ్రాందీ షాపు నిర్వాహకుల తీరు.

కందుకూరు, – ప్రజాపాలన : ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలం మోచర్ల గ్రామ పంచాయతీ తెట్టు గ్రామ పెట్రోలు బంకు సమీపంలో 5వ నెంబరు జాతీయ రహదారి రోడ్డు ప్రక్కన ఉన్న బ్రాందీ షాపు నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా తుంగలోతొక్కి విచ్చలవిడిగా బ్రాందీ,సారాయి, కల్తీ మద్యం జోరుగా విక్రయాలు చేస్తున్నట్లు మందుబాబులు అంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటల తరువాత షాపును తెరవాలి. రాత్రి 10 గంటల వరకు ఉంచి అనంతరం మూత వేయాలి. ఈ బ్రాంది షాపు నిర్వాహకులు మాత్రం ఎక్సైజు శాఖాధికారులకు ముడుపులు ముట్టచెప్పి ప్రభుత్వ ఉత్తర్వులు, ఆదేశాలను బేఖాతరు చేస్తూ తెల్లవారుజాము 3.30 గంటలకు తలుపులు తీసి అనంతరం షాపును రాత్రి 12.30 గంటలకు మూత వేస్తున్నారు. దీంతో జాతీయరహదారి రోడ్డుపై ప్రయాణించే పలు రకాల వాహనదారులు, డ్రైవర్లతోపాటు ప్రయాణికులకు రాత్రి పగలు తేడా లేకుండా మద్యం లభ్యమవుతుంది. ఇక లారీ డ్రైవర్లు మద్యం సేవించి డ్రైవింగ్ చేయడంతో జాతీయ రహదారి రోడ్లపై తరచూ ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానిక పోలీసులు జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాలను నివారించాల్సి ఉండగా ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రం కేసులు నమోదు చేసేందుకు వెళుతుంటారు. 2017-18 సంవత్సరాల్లో జాతీయరహదారిపై అనేక ప్రమాదాలు జరిగినట్లు స్థానిక పోలీసు స్టేషన్లలో కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఎక్సైజు శాఖాధికారులు మాత్రం బ్రాందీ షాపు యజమానులు ఇచ్చే నెల నెల మామూళ్లు పుచ్చుకుని పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపణలు చేస్తున్నారు. అంతేకాకుండా కందుకూరు ఎక్సైజు శాఖాధికారుల దృష్టి మందు బాబుల సమస్యను ఫోను ద్వారా తెలిపినప్పటికీ స్పందించలేదని వాపోతున్నారు. ఇదిలా ఉండగా ఈ బ్రాందీ షాపు పరిధిలో ఆయా గ్రామాల్లో బెల్టు షాపులు వందల సంఖ్యల్లో ఉన్నట్లు సమాచారం. నిర్వాహకులు ప్రత్యేక వాహనంలో బెల్టు షాపులకు మద్యం బాటిళ్లను సరఫరా చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తోంది. అలాగే తెట్టు బ్రాందీ షాపు నిర్వాహకులు మాత్రం మద్యం బాటిళ్లపై ఉన్న ఎం.ఆర్.పి రేట్ల కంటే అదనంగా రూ.10,చ 20, 30, 50 వసూలు చేస్తున్నట్లు మద్యం ప్రియులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ప్రభుత్వ నిబంధనలను పాటించని తెట్టు బ్రాంది షాపు నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## రేపల్లె మున్సిపల్ కార్మికుల సమ్మె



రేపల్లె ప్రజాపాలన – రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘాల జాయింటు యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేటి నుండి రేపల్లె మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు సి.ఐ.టి.యు. రేపల్లె డివిజన్ కార్యదర్శి సి.హెచ్.మణిలాల్, ఎ.ఐ.టి.యు.సి. నాయకులు జి.బాలాజి లు ఆధ్వర్యంలో సమ్మె స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల పొట్టకొట్టె జి.వో.నెంబరు 279 ను రద్దుచేయాలని కోరుతూ గత మూడు సంవత్సరముల నుండి పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తున్నదని వెంటనే జి.వో.నెంబరు 279 ను రద్దు చేయాలని డిమాండు చేశారు. ఇందుకు సంబంధించి మున్సిపల్ కార్మికులు సమ్మెలో భాగంగా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండు చేశారు. గురువారం నాడు ప్రారంభమైన పారిశుధ్య కార్మికుల సమ్మెలో షుమారు 117 మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. దీనితో పట్టణములో పారిశుధ్యం పనులు స్థంబించాయి. ఈ సమ్మెలో సి.ఐ.టి.యు అనుబంధం మున్సిపల్ వర్కర్సుయూనియన్ అధ్యక్షులు ధనాల శివ, ఎ.ఐ.టి.యు.సి. కార్మిక సంఘం నాయకులు డి.భిక్షాలు కార్మికులు ప్రసాదు కోటేశ్వరమ్మ, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## 10న ఆర్‌టిసి యండి ఆఫీసు వద్ద ధర్నా

రేపల్లె స్వయంశక్తి – ఆర్.టి.సి. యాజమాన్యం రిటైర్డు ఎంప్లాయిస్ సమస్యలు పరిష్కారం చేయడంలో సాచివేత ధోరణి అవలంబిస్తున్నదని ఇందుకు నిరసనగా ఈ నెల 10వ తేది ఆర్.టి.సి. ఇ.సి. మరియు యం.డి. ఆఫీసు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని రేపల్లె ఎ.పియస్.ఆర్.టి.సి. రిటైర్డు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రతినిధి ఎ.హనుమంతరావు కోరారు. 30 సంవత్సరాలు ఎ.పియస్.ఆర్.టి.సి.లో పనిచేసి రిటైర్డు అయిన విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండు చేశారు. ఆర్.టి.సి.లో ఉన్న మెడికల్ స్కీములో చేరని వారికి ఇప్పుడు చేరే అవకాశం కల్పించాలని రిటైర్డు ఎంప్లాయి మరణిస్తే మట్టి ఖర్చులు రు. 20 వేలు ఇవ్వాలని ఆర్.టి.సి. క్యాంటిన్‌లో రిటైర్డు ఎంప్లాయిస్‌కి రాయితీతో టి.టిఫిన్ భోజనాలలో 25 శాతం రాయితీ కల్పించాలని తదితర డిమాండు సాధనకై జరుగుతున్న ఈ ధర్నాలో ఆర్.టి.సి. రిటైర్డు ఎంప్లాయిస్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈసందర్భముగా జరిగిన సమావేశంలో హనుమంతరావుతోపాటు ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు సాంబశివరావు, కె.కె.రావు, యం.వి.బ్రహ్మం, వి.సుబ్బారావు, యస్.కె.మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మున్సిపల్ కార్మికుల సమ్మె




నరసరావుపేట : మున్సిపల్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు చేపట్టిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె గురువారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా నరసరావుపేట మున్సిపల్ పరిధిలోని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో ఏఐటియుసీ, సీఐటీయు నాయకులు ఆలూరి రమణయ్య, ఎస్.కె.సిలార్‌లు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల పట్ల ముఖ్యమంత్రి మొండిపట్టు విడవటం లేదన్నారు. జీఓ 279ని రద్దు చేసి 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, శాశ్వత ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. ముందుగా సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి జేఏసీ నాయకులు పి.రాజు, జక్రం, ఎ.సాల్మన్, డేవిడ్, ఎస్.కె.అల్లాబక్షు నాయకత్వం వహించగా, దీనమ్మ, సైదా, కె.శ్రీను, శేఖర్, వాసు, పి.నాగయ్య, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి టిడిపిలోకి 100 మంది చేరిక



రేపల్లె స్వయంశక్తి – పట్టణములోని 5వ వార్డుకు చెందిన వుయ్యూరు వెంకటేశ్వరరావు, కిషోర్‌కుమార్ నాయకత్వంలో షుమారు 100 మంది వై.సి.పి. పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి యం.యల్.ఎ. అనగాని సత్యప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు యం.యల్.ఎ. పార్టీలో చేరిన కార్యకర్తలకు, నాయకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషి పట్టుదలకు రేపల్లె నియోకవర్గ అభివృద్ధికి యం.యల్.ఎ. అనగాని సత్యప్రసాద్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షతులై తాము పార్టీలో చేరుతున్నట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. పార్టీలో చేరిన కార్యకర్తలు, నాయకులను యం.యల్.ఎ అభినందించారు. అధిక సంఖ్యలో మహిళలు ఈ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమములో పట్టణ తెలుగుయువత అధ్యక్షులు డొక్కుగోపి, మాజీ కౌన్సిలర్ డొక్కు బుజ్జి, తదితరులు ఉన్నారు.

## కిడారి, సోమలు మా తరం హీరోలు
## మావోయిస్టులకు వ్యతిరేకంగా గోడప్రతులు

కొయ్యూరు: మండల కేంద్రంలో బుధవారం రాత్రి మావోయిస్టులకు వ్యతిరేకంగా మన్యం గిరిజనులపేరిట గోడప్రతులు వెలిశాయి. ఇటీవల మావోయిస్టులు హతమార్చిన ప్రభుత్వ విప్, అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమ చిత్రాలతో కూడిన గోడప్రతులను కొయ్యూరు, రాజేంద్రపాలెం గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రహరీలపై అతికించారు. ఖమావోయిస్టులు గిరిజన ద్రోహులు. కిడారి, సోమలు గిరిజన నేతలు. కిడారి, సోమలు మా తరం హీరోలు. పిరికిపంద మావోయిస్టులు పనికిరాని జీరోలు' అని ప్రతులపై రాశారు. మీకు ఆశ్రయం కల్పించింది గిరిజనులు. మీ ఆకలిదప్పికలు తీర్చింది గిరిజనం. అటువంటి వారినే హతమార్చడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రజా సేవే పరమావధిగా నాయకుల వెంటే నడుస్తాం... మావోయిస్టులను తరిమికొడతాం అని గోడప్రతుల్లో రాశారు. వీటిని కార్యాలయాలకు వచ్చిన వారంతా ఆసక్తిగా చూస్తున్నారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది.

# ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా విష్ణువర్ధన్



నరసరావుపేట : ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కంచర్ల విష్ణువర్ధన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొనుగుపాటి పూర్ణచంద్రరావు గురువారం తెలిపారు. స్థానిక ఐక్యవేదిక కార్యాలయంలో పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఐక్యవేదిక అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు బీజేపీ ప్రభుత్వంలో ఎక్కువగా జరుగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడులను అరికట్టడంలో విఫలమయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలన్నారు. నూతనంగా ఎన్నికైన విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సమస్యలపై నిరంతరం పోరాడతానన్నారు. ఏ సమస్య వచ్చినా నిర్భయంగా ఐక్యవేదిక దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో కలిసి పోరాటం చేసి, మంచి నాయకుడుని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి పట్టణ అధ్యక్షునిగా కేసుబోయిన మణికంఠ, సత్తెనపల్లి పట్టణ ప్రచార కార్యదర్శిగా పిన్నబోయిన తిరుపతిరావు, నరసరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శిఖినం శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక లీగల్ సెల్ జి.కిరణ్‌కుమార్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గాలి వెంకట్రావు, గోగుల మనోహర్‌యాదవ్, జి.గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా అవార్డులకు ప్రగతి, చైతన్య విద్యార్థుల ఎంపిక



సత్తెనపల్లి: సత్తెనపల్లి పట్టణం నుండి 6 గురు విద్యార్థులు డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ప్రతిభ అవార్డులకు ఎంపికయ్యారు. వీరిలో ముగ్గురు ప్రగతి పాఠశాల నుండి, మరో ముగ్గురు విద్యార్థు చైతన్య పాఠశాల నుండి ఎంపికైనట్లు ఆయా పాఠశాల బాధ్యులు తెలిపారు.గత ఏడాది పదవ తరగతిలో అత్యంత ప్రతిభ చూపిన టి మైఖేల్ జాస్పర్, బి వెన్నె దీపిక, యం గణేష్ లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకులు మక్కెన అచ్చయ్య, ఉపాధ్యాయులు మనీష్, వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, శ్రీనివాసరావులు అభినందించారు. చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు మందడపు శరత్, మద్ది కార్తీక్ లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెకె విశ్వనాథం తెలిపారు. ప్రతిభా పురస్కారం తోపాటు రూ.20 వేల నగదును ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ విద్యార్థులు అందుకోనున్నారని తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో ఏజియం డాక్టర్ నూతలపాటి అంజయ్య, రీజనల్ ఇన్‌చార్జి సురేంద్ర, పాఠశాల డీన్ శివనాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## దుర్గి మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

మాచర్ల, ప్రజాపాలన : మండల కేంద్రమైన దుర్గి మోడల్ స్కూల్‌లో 2017-18 విద్యా సంవత్సరం లో చదివి ర్యాంకులు సాధించిన నలుగురు విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా అవార్డులు లభించాయి. గందె వాసవి వెంకట రాజ్యలక్ష్మి 10/10జిపిఎ, షేక్ జహీర్ 9.8/10జిపిఎ, బి రామ్ నిఖిల్ తేజ9.8/10జిపిఎ, ఎం సిద్దేశ్వర నాయక్9.8/10జిపిఎ, వీరికి ప్రతిభా అవార్డులు దక్కాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన ఈ విద్యార్థిని, విద్యార్థు లకు ఇటీవల ట్రిపుల్ ఐటి క్యాంపస్‌లో సీట్లు లభించాయి. జిలా లోనే మోడల్ స్కూల్స్‌లో అధిక సంఖ్యలో ప్రతిభా అవార్డులు కైవసం చేసుకోవటంలో దుర్గి ఆదర్శ పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది. ట్రిపుల్ ఐటి సీట్లతో పాటు ప్రతిభా అవార్డులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తులసి జ్యోతి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## క్యాంపస్ డ్రైవ్‌లో ముగ్గురికి ఉద్యోగాలు



నరసరావుపేట, ప్రజాపాలన : స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24న ప్రాంగణ నియామకాలు నిర్వహించినట్లు ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ అధికారిణి డాక్టర్ జి.మాధవి గురువారం తెలిపారు. కోడ్ తంత్ర టెక్ సొల్యూషన్ వారు నిర్వహించిన ఈ ఎంపికల్లో వివిధ కళాశాలల నుంచి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వీరిలో 60 మంది వ్రాత పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారన్నారు. వీరిలో ఎన్ఈసీ కళాశాలకు చెందిన పవన్‌సాయి, విజ్ఞాన్ లారాకు చెందిన వెంకటసాయి కుమార్, ఆర్‌విఆర్ & జెసీకి చెందిన అల్లం శ్రీవిద్య ఎంపికైనట్లు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు తృతీయ సంవత్సరంలో ఉన్నప్పటికీ ఒక యూనివర్సిటీ కాలేజీగా బాధ్యత వహిస్తూ జేఎన్‌టీయుకే అనుబంధ కళాశాల విద్యార్థుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ప్రాంగణ నియామకాలు చేపట్టామన్నారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం 2.16లక్షలు లభిస్తుందన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్‌జి.మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలాజీ, డాక్టర్ రాజ్యలక్ష్మిలు నియామకపత్రాలు అందజేశారు.

## అవార్డులతో పాటు బాధ్యతలు పెరిగాయి..ఎస్ఐ సుబ్బానాయుడు

మాచర్ల, ప్రజాపాలన : మండల కేంద్రమైన దుర్గి పోలీసు స్టేషన్‌లో ఇటీవల గ్రామీణ ఎస్‌పి వెంకటప్పలనాయుడు చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డుతో పాటు శోధన అవార్డు అందుకున్న ఎస్ఐ సుబ్బానాయుడిని బుధవారం ఆర్యవైశ్య సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ప్రతి కీలకమైన కేసులను ఎంతో చాకచక్యంగా ఛేదించుటలో తన ప్రతిభ చూపారని, నీతి నిజాయితీగా పనిచేసే వారికే ఈ గౌరవం దక్కుతుందని, అవార్డు అందుకొనుటకు ఆయన అన్ని విధాల అర్హుడని ఆర్యవైశ్యులు ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుబ్బానాయుడ్ని దుశ్శాలువా తో సన్మానించారు. సన్మాన గ్రహీత ఎస్ఐ సుబ్బానాయుడు మాట్లాడుతూ అవార్డులతో పాటు బాధ్యతలు పెరిగాయని, ఈ ప్రాంత ప్రజలు నా పై చూపుతున్న అభిమానానికి ఈ అవార్డులు అందుకోవటం వలన ఇంకా బాధ్యతలు పెరిగాయని, ప్రజల క్షేమం కొరకు నా శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు కొత్తమాసు సుబ్బారావు, మాష్టర్ అబ్బాస్, చిన్ని శ్రీనివాసరావు, ఆత్మకూరు మురళి, మాచర్ల మాజీ యూత్ అధ్యక్షులు ఓబులశెట్టి లక్ష్మినారాయణ తదితరులున్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణకు నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరు

మాచర్ల, ప్రజాపాలన : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ కొరకు వేసిన ఎంఎల్‌సి కమిటీ అమలు కై దశల వారీ ఉద్యమంలో భాగంగా బుధవారం నుండి శుక్రవారం వరకు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతూ విధులకు హాజరు కావాలని, గతంలో 33 రోజులు సమ్మె చేసినప్పుడు మంత్రి గంటా శ్రీనివాసరావు వ్రాతపూర్వకంగా హామినిచ్చారని, మంత్రి హామినిచ్చినా ఆచరణలో అమలుకు నోచుకోలేదని మరోసారి దశల వారీగా కార్యచరణ ప్రణాళిక ప్రకటించి దానిలో భాగంగా నల్ల రిబ్బన్లతో విధులకు హాజరై నిరసన వ్యక్తం చేయాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వజూనియర్ కాంట్రాక్టు లెక్చరర్స్ ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయమైన కోర్కెలు ఎంఎల్‌సి సిఫారసు అమలు చేయుట, ఉద్యోగ భద్రత, 12 నెలల వేతనం విడుదల చేయాలని, 60సం॥రాల కొనసాగింపు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వి బాలునాయక్, కె సుధీర్, సిహెచ్ రామకృష్ణ, డి హనుమానాయక్, జి హరిత, ఎం వాహిని తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి గ్రామసభలు

కర్లపాలెం (ప్రజాపాలన): మండలం పాతనందాయ పాలెంలొ సమస్యలు పరిష్కరించే%శీ%దుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ శరత్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలొ ఉన్న అన్ని శాఖల అధికారులు తమ పరిధిలొని సమస్యలను పరిష్కరించెందుకు క ృషి చేయాలని చెప్పారు. పంచాయితి పరిదిలొని సమస్యలను సంబదిత కార్యదర్శికి ప్రజలు తేలియజెయలని శరత్ బాబు సూచించారు. అధికారూలు తమ శాఖాల పరిదిలొ జరుగుచున్నా అభివ ృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజెయాలని చెప్పారు. ఈకార్యక్రమంలొ మాజి ప్రెసిడంట్ టి.నాగమల్లీశ్వరి, రాంబాబు రెడ్డి, అంగన్వాడి ఫీల్డ్ అసిస్టెంట్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఛైర్మన్‌కు 34 ఫిర్యాదులు



నరసరావుపేట, ప్రజాపాలన : ప్రతి గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ ఛైర్మన్‌కు 34 ఫిర్యాదులు అందాయి. ఎన్టీఆర్ గృహ పథకాలలో ఇళ్ళు కావాలని, రామిరెడ్డిపేటలోని వాసవి డిగ్రీ కళాశాల వద్ద మురుగునీరు రోడ్డుపైకి వస్తోందని, పట్టణంలో మురుగుకాల్వలు శుభ్రం చేయటం లేదని, సత్తెనపల్లి రోడ్డులో రోడ్డుపై తోపుడు బండ్లు పెట్టి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్నారని, వినుకొండ రోడ్డులోని ఆర్‌ఆర్ డిపార్ట్‌మెంటల్ స్టోర్ వద్ద కాల్వకోసం రోడ్డును తవ్వి వదిలేశారని, ఐలా బజార్, క్రిష్టియన్‌పాలెం, నిమ్మతోటలో మున్సిపల్ కొళాయిల్లో మంచినీరు రావటం లేదని, నంబూరు బజారులో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, అచ్చిరెడ్డి కాంప్లెక్స్ వద్ద రెండు నెలల నుంచి కాల్వలు కోసం రోడ్డును తవ్వటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు చేశారు. దీనిపై స్పందించిన ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, కమిషనర్ భానుప్రతాప్‌లు మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సరికొత్త ప్రచారానికి ఆన్‌లిమిటెడ్ శ్రీకారం




విజయవాడ : ఫ్యామిలీ ఫ్యాషన్‌స్టోర్ అరవింద్ లైఫ్‌స్టైల్ బ్రాండ్ ఆన్‌లిమిటెడ్ సరికొత్త ప్రచారానికి శ్రీకారం చుట్టింది. పండుగ సీజన్ సందర్భంగా వాణిజ్యపరంగా టివిలో ఫ్యాషన్ అనేది అన్‌లిమిటెడ్ అనే ప్రచారం ప్రారంభించిందని సంస్థ ప్రతినిథులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుని అభిరుచిని బట్టి ఫ్యాషన్ మారుతుందన్నారు. టివిలో కనిపించే ప్రతి సన్నివేశంలోనూ అన్‌లిమిటెడ్‌లో లభించే వస్త్రాలు అన్ని వయస్సుల వారికి ఏ విధంగా సరిపోతాయో తెలియజేస్తుందన్నారు. ఫ్యాషన్‌కు వయస్సుతో సంబంధం లేదని ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా వుంటుందని, తదితర నినాదాలతో ప్రచారం ప్రారంభించామన్నారు.

# జిల్లాలో నేరాల నియంత్రణే మా లక్ష్యం

## ఎస్పీ అప్పలనాయుడు బాపట్లలో ఆకస్మిక తనిఖీలు



బాపట్ల (ప్రజాపాలన): జిల్లాలో జరుగుతున్న నేరాల నియంత్రణకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎంతగానో క ృషి చేస్తుందని గుంటూరు జిల్లా ఎస్పీ వెంకట అప్పలనాయుడు అన్నారు. గురువారం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆయన ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పట్టణంలో పలు సమస్యల పై, ట్రాఫిక్, పెండింగ్ కేసుల వివరాలను ఆడిగితెలుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో ప్రధాన జిల్లా అయిన గుంటూరు జిల్లాలో రోడ్డు ప్రమాదల నివారణ పై ప్రత్యేక ద ృష్టి పెట్టామన్నారు. అందుకు సంబంధించిన సూచనలను ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు చేస్తున్నామని తెలిపారు. ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్ పై కూడా ప్రజలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పటు చేసి దొంగతనాలు నివారిస్తున్నమని చెప్పారు. సిబ్బంది కొరతను తగించటానికి టెక్నాలజీని ఎక్కువగా ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. గుట్కా విక్రయదారులు, రేషన్ అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నరు. రౌడీ షీటర్ల కు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇస్తున్నమని చెప్పారు. స్నేహితుల మధ్య చిన్నపాటి వివాదాలు హత్యలు జరిగే వరకు దారి తిస్తున్నాయన్నారు. గుట్కా విక్రయాలు జరిపే వారికి బాపట్ల డిఎస్పీ గంగథరం ఆధ్వర్యంలో గుట్కా విక్రయాల నివరణపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో నక్సలైట్లు కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచామని నల్లమడ అడవిలో జల్లడపడుతున్నామని తెలిపారు. గుంటూరు జిల్లాలో నక్షలైట్ల కదలికలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గంగాథరం, పట్టణ సిఐ వినయ్ కుమార్, యస్ఐలు అనిల్ కుమార్ రెడ్డి, రవిక ృష్ణ సిబ్బంది ఉన్నారు.

# పార్టీలు వేరైనా దోచుకోవటమే ధ్యేయం

## పేదల బియ్యాన్ని బొక్కుతిన్నపాలక,ప్రతిపక్ష డీలర్లు

సత్తెనపల్లి, ప్రజాపాలన: ప్రజల పట్ల పారదర్శకంగా,న్యాయబద్దంగా వ్యవహరించాల్సిన బాద్యత అధికార పార్టీది.పాలనాపరమైన లోపాలను ఎత్తిచూపుతూ,అక్రమాలను ఎండగడుతూ ప్రజా చైతన్యం చేయాల్సిన బాద్యత ప్రతిపక్షానిది.పగలంతా ఒకరిపై ఒకరు పాలక,ప్రతిపక్షాలు దుమ్మెత్తిపోసుకుంటున్నా..ఆనక ప్రజల సొమ్మును దోచుకోవటంలో మాత్రం మేమంతా ఒక్కటే అని నిరూపిస్తున్నారు.రాజకీయం, అక్రమ వ్యాపారం వేరు కాదని కొందరు రేషన్ డీలర్లు చాటి చెప్తున్నారు.అధికార పార్టీ డీలర్లకు తొత్తులుగా మారి పేదలకు పిడిఎస్ బియ్యం అందించకుండా అక్రమంగా అమ్ముకునేందుకు సిండికేట్ గా ఏర్పడ్డారు.పట్టణంలో ఈ సిండికేట్ లో అధికార పార్టీ నుంచి ఒకరు,ప్రతిపక్షం నుంచి ఒకరు వీరికి అనుబంధంగా మరో ఇద్దరు డీలర్లు కీలకంగా వ్యవహరిస్తూ రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న వైనమిది.వ్యాపార సౌలభ్యం కోసం పట్టణాన్ని నాలుగు భాగాలుగా విభజించి ఒక్కో భాగానికి ఒక డీలర్ నేత ృత్వం వహిస్తుంటాడు.పార్టీలకతీతంగాఈ భాగంలోని డీలర్లలందరు బియ్యాన్ని సేకరించి ఆ ప్రాంతంలో బాద్యునికి అప్పజెప్తారు.ఇలా నాలుగు ప్రాంతాల నుంచి వచ్చిన బియ్యాన్ని నేరుగా ఆటోలు,టాటా ఎసిలు,ఇతర వాహనాల్లో రైస్ మిల్లులకు చేరవేస్తున్నారు.ఇంత జరుగుతున్నా..విజిలెన్స్,¬ ఒవిన్యూ,పోలీసు లు,సివిల్ సప్లయిస్ అధికారులు ఎవ్వరికి ఏమి తెలియనట్లే అంతా సక్రమంగా జరుగుతున్నట్టే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు న్నాయి.పట్టణంలోని శివారు ప్రాంతంలో రెండు వార్డులలో కీలకంగా వ్యవహరించే డీలర్లు ఆటోలలో తరలిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.ఇకనైన అధికారులు స్పందించి పేదలకు అందాల్సిన బియ్యాన్ని దారిమళ్ళకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యం

## శాసనసభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్



కొల్లిపర, అక్టోబర్ 4, ప్రజాపాలన : గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తుందని తెనాలి శాసనసభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని అత్తోట, యాదవపలెం గ్రామంలో అంగన్‌వాడీ భవనాలు, డంపింగ్ యార్డులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా అత్తోట గ్రామపంచాయితీ ఆవరణలో జరిగిన సభలో ఆలపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువనేస్తం పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. నిరుద్యోగ భృతికింద నెలనెల వెయ్యి రూపాయలు వారి ఖాతాల్లో వేసి వారికి శిక్షణ ఇచ్చి తర్ఫీదు పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశ్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. రాజధాని నిర్మాణం పూర్తిచేయడానికి పట్టుదలతో ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. పేదలకు గూడు, కూడు కల్పించాలనే సంకల్పంతో కోట్లాది రూపాయలను వెచ్చించి గృహనిర్మాణాలు పూర్తిచేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, కార్పొరేషన్ల ద్వారా పేదలకు రునాలు అందించిన ఘనత ముఖ్యమంత్రికి దక్కిందన్నారు. కార్యక్రమంలో దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, మున్నంగి పిహెచ్‌సి ఛైర్మన్ ఆళ్ళ వీరారెడ్డి, జిల్లా టీడీపీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు, షేక్ రఫీ, ఆరే శేఖర్, ఎన్ఆర్ఐ వెంయికటటేశ్వరరావు, చందు సాయిబాబు, వరప్రసాద్,వరికూటటి సోమయ్య, ఆరిమండ రాధాకృష్ణారెడ్డి జొన్నల బసివిరెడ్డి, బడుగు డేవిడ్ ఈశ్వర్‌లాల్, పసుపులేటి శివన్నారాయణ, వేమూరు మోహనరావు, ఎస్. కడప శ్రీనివాసరెడ్డి తదితరులు ఎపాల్గొన్నారు.

# కర్లపాలెంలో విద్యార్థి అదృశ్యం



కర్లపాలెం (ప్రజాపాలన ): పాఠశాలకు వెళ్ళి న విద్యార్ధి అద ృశ్యమైన సంఘటన అలస్యంగా వెలుగు లోకి వచ్చింది. కర్లపాలెం ఎస్.ఐ హజరత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం పాత నందాయపాలెం గ్రామానికి చేందిన అక్కల.బ్రహ్మ రెడ్డి ,శివ పార్వతి దంపతుల కుమారుడు అక్కల సురేష్ రెడ్డి , ఎం.వి రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నడు పొయిన నెల 27వ తారీకున పాఠశాలకు వెళు తున్నానని ఇంటి దగ్గర స్కూల్ బ్యాగ్ తీసుకొని వెళ్ళిన సురేష్ ఇంటికి రాలేదు. మరుసటి రోజు ఉదయాన్నే పాఠశాలకు ఉపాద్యాయులను ఆడిగినా సురేష్ పాఠశాలకు రాలేదని వారు చెప్పారు. సురేష్ స్నేహితులను బంధువులను అడిగినా అతని ఆచూకీ తేలియకపోవడంతో బుధవారం విద్యార్థీ తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ తెలిపారు. విద్యార్థి ఆ చుకి తెలిసిన యెడల ఈ సెల్ నెంబరుకి 9440900870 తెలియజెయలని ఎస్.ఐ కోరారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి



కొల్లిపర, అక్టోబర్ 4, ప్రజాపాలన : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వల్లభాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు డాక్టర్ బొంతురెడ్డి లక్ష్మారెడ్డి, ఆళ్ళ శివారెడ్డి, వంగా సత్యన్నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, విద్యార్థులకు అందజేసిన సైన్స్ మెటీరియల్, పుస్తకాలు, ఆటవస్తువులు, బల్లలు, కుర్చీలను లైబ్రరీ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి పోటీతత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. దాతల ప్రోత్సాహం వలన విద్యాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగపరుచుకుని ముందుకు వెళ్ళాలన్నారు. ఎంఇఓ ఆరిమండ బసవకుటుంబరెడ్డి మాట్లాడుతూ ప్రభుంత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు పాఠశాల భవనం ప్రవహంరిగోడ నిర్మిం చాలని, షెడ్లు మరమ్మత్తు చేయించాలని ఈ సందర్భంగా దాతలను కోరారు. దీంతో శివాఫౌండేషన్ అధ్యక్షులు ఆళ్ళ శివారెడ్డి మాట్లాడుతూ ప్రహరీ గోడ నిర్మాణానికి తన వంతు సహకారాన్నిఅందించి గ్రామ రుణాన్ని తీర్చుకుం టానన్నారు. కార్యక్రమంలో జె. రత్నరాణి, నాయకులు కొండా శివరా మిరెడ్డి, అవుతు సత్యన్నారాయణరెడ్డి, చలసాని బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 7న గుంటూరుకు ప్రముఖుల రాక

గుంటూరు: ఈనెల 7న గుంటూరు జిల్లా మంగళగిరికి సినీ, క్రీడా,రాజకీయ ప్రముఖులు రానున్నారు. డాక్టర్ రామినేని ఫౌండేషన్ సంస్థ నిర్వహించే ప్రతిష్ఠాత్మక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి వీరంతా హాజరవుతారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేయనున్నారు. వెంకయ్యతో పాటు ప్రముఖ క్రికెటర్ కపిల్‌దేవ్, బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్, ప్రముఖ సినీ దర్శకుడు కె.రాఘవేంద్రరావు తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు ధర్మచక్ర, కన్వీనరు పాతూరి నాగభూషణం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్‌కు విశిష్ట, సహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు, సినీ దర్శకుడు నాగ్ అశ్విన్, తెలుగు భాషాభివ ృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్న చొక్కాపు వెంకటరమణలకు ఈ సందర్భంగా విశేష పురస్కారాలను అందించనున్నారు. గుంటూరు జిల్లాలో జన్మించి అమెరికాలో స్థిరపడిన డాక్టర్ రామినేని అయ్యన్న చౌదరి పేరిట 1995లో ఈ ఫౌండేషన్‌ను స్థాపించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఈ కార్యక్రమం జరగనుంది.

# కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

గాంధీనగర్ (విజయవాడ):రాష్ట్రంలో కౌలు రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వ్యవసాయరంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోతోందని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్లో 'కౌలు రైతుల రక్షణ – సంక్షేమం' అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌలు రైతులందరికీ ఎకరానికి పెట్టుబడి కింద రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.